కర్నూలు । నంద్యాల
వార్త
9 డిసెంబర్ , 2023 శనివారం పేజీలు 4

## ఓటర్ల లిస్టు సవరణలు సూచించండి



**: రాజకీయ పార్టీల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. సృజన**

**కర్నూలు, డిసెంబరు 08, ప్రభాతవార్త :** డిసెంబర్ 9వ తేదీలోగా ఓటర్ల లిస్టులో ఉన్న సవరణలు సూచించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్ని పార్టీలను కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. సృజన స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా రాజకీయ పార్టీ లకు తెలియజేస్తూ... ఈ సమ్మరీ రివిజన్ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 3 లక్షల 81 వేల ఫారం లు సవరణ కొరకు వచ్చాయని తెలియజేశారు. ముఖ్యంగా 18 మరియు 19 సంవత్సరాల వయసు కలవారి ఫారం లు ఇప్పటివరకు 27 వేలు వచ్చాయని తెలియజేశారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తెలియజేస్తూ అందుకుగాను ఈరోజు , రేపు అనగా డిసెంబర్ 9 వ తారీకు అర్ధరాత్రి వరకు ఆన్లైన్ లో ఓటర్ నమోదు మరియు సవరణలు కోసం నిర్ణీత ఫారం ద్వారా చేయించాలని పార్టీలను కోరారు.ఈనెల 22 మరియు 23 తారీకు లోపల అన్ని సవరణలు పూర్తి చేసుకొని 27వ తారీకు నాటికి సంసిద్ధంగా ఉండి వచ్చిన అన్ని ఫారం లకు సమాధానాలు ఇస్తూ సూచనలు సరి చేసుకుంటూ , జనవరి 5వ తారీకు నాటికి ఓటరు నమూనా తయారవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు గుర్తించిన తప్పులు , సవరణ నిమిత్తం నిర్దేశిత ఫారం రూపం లో మాత్రమే ఈ రెండు రోజులు లోపల అందజేయాలని తెలిపారు. కావున ప్రజలు , పార్టీలు ఈ రెండు రోజులని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశానికి డిఆర్ఓ కే మధుసూదన్ రావు సంబంధిత అధికారులు ఎస్. ఎస్.ఎ ఏపీసి వేణుగోపాల్ , డిపిఓ నాగరాజు నాయుడు , డిఆర్డిఏ పిడి సలీం భాష , డ్వామా ఏ పీ డి మరియు రాజకీయ పార్టీల తరఫున వైయస్సార్సీపి నుండి పుల్లారెడ్డి , బిజెపి నుండి సాయి ప్రదీప్ మరియు నాగేంద్ర కుమార్ రెడ్డి ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి మహమ్మద్ షకీల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ నుండి నవీన్ కుమార్ మరియు రాజు, సిపిఐ పార్టీ నుండి శ్రీనివాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను తొలగించండి

**నంద్యాల డిసెంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో వున్న బోగస్ ఓట్లను మరోమారు పరిశీలించి తొలగించాలని కోరుతూ శుక్రవారం వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషతో కలిసి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ టిడిపి నేతలు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని బోగస్ ఓట్లు తాము చేర్పిస్తున్నామని అసత్యప్రచారం చేస్తున్నారన్నారు. సిఎం జగన మోహన్‌రెడ్డి సూచన మేరకు జిల్లాలో ఓటరు జాబితా నుండి బోగస్ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగించాలని కోరామన్నారు. పారదర్శకంగా స్వచ్ఛికరణ ఓటరు జాబితాను తయారుచేయాలని కలెక్టరును కోరారు.



సహజంగా సమాజంలో ప్రతిఒక్క సామాన్యుడికి లక్షాధికారి కావాలనే లక్ష్యం ఉంటుంది. కొందరు కొన్ని కొన్ని మార్గాలను ఎంచుకుని సంపదే ధ్యేయంగా పనులు చేసుకుంటారు. కొందరు అతి తక్కువ సమయంలోనే కోటీశ్వరులు కావాలనే ఉద్దేశ్యంతో తప్పుడు మార్గాలను నేర్చుకుని మోసపోయి అప్పుల బారిన పడుతుంటారు. అందులో ఇదొకటి ఆదోని రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మహమ్మారి మట్కా లక్కుంటే..లక్షాధికారి.. కావచ్చని కొందరు తప్పుడు నిర్ణయాలు తీసుకుని మహమ్మారి మాయదారి మట్కా వలలో పడి మోసపోతు అప్పుల బారిన పడుతున్నారు. కొందరు లక్కు ఉండి లక్షాధికారులయ్యారు. లక్ తప్పిన వారి పరిస్థితి బతుకు బస్టాండ్‌గా మారింది. ఈ మట్కా పట్టణం,గ్రామాలు తేడా లేకుండ మట్కాబీటర్లు మట్కా రాస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ బెట్టర్లు జేబులు నింపుకుంటున్నారు.

**ఆదోని రూరల్,డిసెంబరు 8,ప్రభాతవార్త** మట్కా బీటర్లు చాలా చోట్ల బహిరంగ ప్రదేశాల్లోనే కూర్చొని మట్కా బీటు నిర్వహిస్తున్నారు. అయితే పోలీసు అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గతంలో కొందరి మట్కా బీటర్లపై కేసులు నమోదు చేసినా నేటికి కూడా మారనివైనం. ముఖ్యంగా రైతులు పంట దిగుబడులను అమ్ముకునేందుకు వ్యవసాయ మార్కెట్‌యార్డుకు వస్తూ ఉంటారు. రైతులు ఎక్కువ శాతం మార్కెట్‌యార్డుకి వస్తారనే ఉద్దేశ్యంతో ఒక బీటరు మాత్రం ఏకంగా మార్కెట్‌యార్డు సమీపంలో ఓ దుకాణంలో దర్జాగా కూర్చుని బీటు రాస్తున్న వైనం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈయన వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా.. జరుగుతుంది. రైతులు మాత్రం పంట దిగుబడి అమ్ముకునేందుకు వచ్చి లక్కుంటే మేము లక్షాధికారులు అవుతామేమో అని మహమ్మారి మట్కాకు డబ్బులు వేసి జేబులకు చిల్లులు వేసుకుని ఇళ్లకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. ఏదేమైనా పోలీసు అధికారులు ఇలాంటి వారిపై కేసులు నమోదు చేయడంలో విఫలం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## శ్రీశైల గొప్పతనంపై ప్రపంచానికి తెలియాలి

**: ఉపముఖ్యమంత్రి సత్యనారాయణ**



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్08,ప్రభాతవార్త** శ్రీశైలమహాపుణ్యక్షేత్రం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి తెలిసే విధంగా జీవకళ ఉట్టిపడే విధంగా అనుభవం కలిగిన నిపుణులతో పరిశోదనలు చేయించడం జరుగుతుందని ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.శుక్రవారంనాడు శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనానంతరం దేవస్థానం భ్రమరాంబా అతిథి గృహంలో విలేఖర్లతో మాట్లడారు.అదే విధంగా స్వామివారి చరిత్ర,ఘంటామఠంలో దొరికిన తామ్రాపత్రాలు కాని,శ్రీశైలం అడవుల్లో దొరికె వనమూలికలపైన, అపూరపమైన చెట్ల మీదా,ఇక్కడ ఉన్నా భూమి చరిత్రాత్మక ఆదారాల మీదా తదితర వంటివాటిపైన పరిశోదనలు చేయడం జరుగుతుందని తెలిపారు.శ్రీశైలక్షేత్రం యొక్క కాంపౌడ్ వాల్ మీదా అనాటి కాలమాన పరిస్థిలతో ప్రజల యొక్క జీవన విధానం మీదా,రాజులు యుద్దానికి వెళ్లే పద్దతిలో గాని ప్రాకారంలో జీవకళ ఉట్టిపడే విధంగా శిల్పులతో చెక్కించడం జరుగుతుందని అన్నారు.చిత్రకళ మీదా ఉన్నా అనుభవం ఉన్నా వారిని ప్రతి పోటో క్రింద రైటప్స్‌రూపంలో ఉండే విధంగా చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ నెల కాని వచ్చే నెల కాని సాలు మండపాలు కాని,క్యూకాంప్లేక్స్‌లు తదితర అబివృద్ది పనులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకు స్థాపన చేసే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.బారతీయ సంస్కృతి సంప్రాదాయంను ప్రపంచం గుర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువతను ఓటర్లుగా.. నమోదు చేయించండి

**: నాలుగు కళాశాలలో స్వీప్ కార్యక్రమం - జేసీ ఎన్.మౌర్య**

**కర్నూలు, డిసెంబరు 08, ప్రభాతవార్త :** పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గము కి సంబంధించి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను అసెంబ్లీ ఎన్నికల అధికారి/ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు వివిధ పార్టీ ప్రతినిధులతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను నియోజకవర్గం ఎన్నికల అధికారి అయిన జిల్లా జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య తన చాంబర్లో నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అన్ని పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ... గత వారం నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమంలో దాదాపు తొమ్మిది వేల కొత్త ఓటర్లు నమోదు అయ్యారని తెలిపారు. ఈరోజు నాలుగు కళాశాలలో ఓటరు నమోదు కార్యక్రమము (స్వీప్) ను నిర్వహించడం జరిగిందని , ఇంకా ఓటరుగా నమోదు కాని వారు , 18 సంవత్సరాలు నిండిన వారు మరియు జనవరి 1వ తారీకు నాటికి 18 సంవత్సరాలు నిండు వారు వెంటనే నిర్దేశిత ఫారం ద్వారా బిఎల్ఓ లకు అందజేసి ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. డిసెంబర్ 9వ తారీకు అర్ధరాత్రి వరకు ఆన్లైన్ లో ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ప్రజలను మరియు పార్టీల ప్రతినిధులు కూడా ఈ విషయంలో శ్రద్ధ వహించి జనాభా ప్రాతిపదికన పాణ్యం నియోజక వర్గంలో ఓటర్ నమోదు శాతాన్ని అధికంగా పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.రాజకీయ పార్టీల వారు గుర్తించిన తప్పులను మరియు మార్పులను చేయించుటకు డిసెంబర్ 9వ తారీకు లోగా నిర్దేశిత ఫారం ద్వారా బిఎల్ఓ లకు అందజేయాలని లేదా ఆన్లైన్లో నిర్దేశిత ఫారం ద్వారా వెంటనే చేయాలని కోరారు.ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ తరఫున యశ్వంత్‌రెడ్డి , కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీనివాసులు, న్యూడెమోక్రసీ పార్టీ తరఫున భాస్కర్ , బిజెపి తరఫున నవీన్ కుమార్ రెడ్డి , వైయస్సార్ పార్టీ తరఫున హనుమంత్ రెడ్డి , సిపిఐ పార్టీ తరఫున రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## అసభ్య ప్రవర్తనే.. హత్యకు దారి తీసింది..!

- హత్య కేసును ఛేదించిన పోలీసులు..
- హంతకుడు అరెస్ట్..రిమాండ్..మారణాయుధం స్వాధీనం..




**కోసిగి, డిసెంబరు 8, ప్రభాతవార్త** కోసిగిలో సంచలనం రేపిన యువకుడి హత్య కేసును ఎట్టికేలకు పోలీసులు ఛేదించారు..హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన మారణాయుధంను స్వాధీనం చేసుకున్నారు..ఈ మేరకు శుక్రవారం స్థానికి సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎరిసావలి హత్య చేసిన హంతకుడిని వెల్లడిపరిచారు.. హత్యకు వాడిన వేట కొడవలిని చూపించి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు.. అనంతరం కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు ఎస్ఐలు సతీష్‌కుమార్, నరేంద్రకుమార్‌రెడ్డిలతో కలసి సిఐ హత్య కేసు వివరాలను తెలిపారు.. హతుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడం వల్లే హత్యకు కారణమని, మహిళల పట్ల హతుడు ఎప్పుడు అసభ్యకర పదజాలం వాడుతుండడంతో పాటు మహిళలతో లైంగికంగా ప్రవర్తించడం జరుగుతుండేదన్నారు.. కాగా విలేకర్లకు సిఐ తెలిపిన వివరాలిలావున్నాయి.. కోసిగి గ్రామంలోని గాంధీనగర్‌కు చెందిన జల్లెడాకుల నాగరాజు(22) అనే యువకుడు ఒక సిమెంట్, ఇనుము విక్రయ దుకాణంలో హమాలిగా పనిచేసేవాడు.. అయితే అదే వీధిలో ఉండే కొంత మంది మహిళలపట్ల జిల్లెడాకుల నాగరాజు అసభ్యకరంగా...

2లో

## ప్రతిఒక్కరు రక్తదానం చేయాలి

**- టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడినవారమవుతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్యా ఇన్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.రక్తదానం చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి అభినందించారు. అనంతరం టీజీ మాట్లాడుతూ అత్యవసరంగా బ్లడ్ కావాలంటూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఎంతో మంది పోస్టులు పెడుతున్నారన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాలోల రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరికి సరైన సమయంలో రక్తం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశావ్యాప్తంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అధ్వర్యంలో ఈరక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. బ్యాంకు ద్వారా సేవలు అందిస్తునే ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషమన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..!

**- వైఎస్సార్ క్రాంతిపథం మరియు డిఆర్‌డిఏ ఆద్వర్యంలో ఎస్ఎస్‌టి మహిళలకు రుణం : మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు,డిసెంబరు 8,ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వైఎస్సార్ క్రాంతి పథకం మరియు డిఆర్‌డిఏ ఆద్వర్యంలో ఎస్‌సి,ఎస్‌టి మహిళలకు ఉన్నతి(వడ్డీ లేని రుణం) పథకం ద్వారా ఆసక్తి కలిగి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మహిళలకు ఆటోలు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు,తెగలకు చెందిన మహిళలు తమకు ఆసక్తి ఉన్న వృత్తులలో రాణించేందుకు ఉన్నతి పథకం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. మహిళలు డ్రైవింగ్‌లో ఎలాంటి భయం,ఆందోళన లేకుండ పురుషులతో సమానంగా రాణించాలని మగవారికి సైతం కష్టంగా అనిపించే ఆటో డ్రైవర్ వృత్తిని ఎంచుకుని ఆత్మస్థైర్యంతో ఉండాలని మహిళలకు మంత్రి సూచించారు. ఎస్‌సి,ఎస్‌టి మహిళల ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఈ పథకం కింద వడ్డే లేని రుణాలు అందచేస్తున్నారన్నారు. తీసుకున్న రుణాలను వాయిదా పద్దతిలో సకాలంలో చెల్లించాలిస ఉంటుందన్నారు. ఈ పథకం కింద ఉన్నతి మహిళా శక్తి ఆటో రిక్షా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సరికొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మహిళలకు మొదటి విడత కింద పూర్తి ధరలో 90శాతం మొత్తాన్ని రుణంగా మంజూరు చేశారు. 10శాతం వాటా మహిళలు చెల్లించడం జరుగుతుందన్నారు. రుణం మొత్తం రూ.3,01,650లు మంజూరు చేసి ఆటో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి జెండాను ఊపి ప్రారంభోత్సవం చేశారు. తదనంతరం మంత్రి జయరాంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైకాపా ఇంచార్జ గుమ్మనూరు నారాయణస్వామి,మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ,మండల కన్వీనర్ వీరేష్,ఆస్పరి సొసైటీ చైర్మన్ గోవర్ధన్,హాలహర్వి మాజీ ఎంపిపి బసప్ప,డిఆర్‌డిఏ ఏరియా కోఆర్డినేటర్ నవీన్,మహిళా సమైఖ్య అధ్యక్షురాలు సీతాభాయి,ఏపిఎం ఆంజనేయ, మల్లికార్జున, ధనుంజయ, ఉమావతి, సిసిలు, ఉన్నతి మహిళా శక్తి ఆటో డ్రైవర్లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన జేసీ

**గడివేముల, డిసెంబర్08, ప్రభాతవార్త;** మండలంలోని కొర్రపోలూరు గ్రామ సమీపంలో సర్వేనంబర్ 11లో నూతనంగా నిర్మిస్తున్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను శుక్రవారంనాడు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రూ.98.25 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న 220 కేవీ సబ్‌స్టేషన్ వల్ల గ్రామంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, రైతన్నలకు గృహాలకు విద్యుత్ కొరత ఉండదన్నారు. ఈయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ గురునాథ్, సర్పంచ్ మూలింటి మాలిక్‌బాషా, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో వైసీపీ ఘోర వైఫల్యం

**- సమస్యలు తాండవిస్తున్న పట్టించుకోని నాయకులు : మాజీ ఎమ్మెల్యే బీసీ**



**కొలిమిగుండ్ల,డిసెంబర్8, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.శుక్రవారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా చింతలాయిపల్లె గ్రామ టీడీపీ నాయకులు మాజీ వైస్ ఎంపిపి ప్రకాష్‌రెడ్డి,సీనియర్ నాయకులు జయలక్ష్మిరెడ్డి,సివిఎస్ రెడ్డి,వివేకానందరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన గ్యారెంటీల పై మహిళలకు క్షుణ్ణంగా వివరించారు.బనగానపల్లె నియోజకవర్గంలో గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విఫలమయ్యారని ఏ గ్రామంలో చూసినా మౌలిక వసతులులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.గ్రామాల్లో పారిశుధ్యం తాండవిస్తున్నా వైసీపీ నాయకులు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు.కొలిమిగుండ్ల మండలంలో ప్రజలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నా నాపరాళ్ల పరిశ్రమను సైతం వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా కష్టాల్లోకి నెట్టివేసిందని ఆరోపించారు.గతంలో రూ.5లు ఉన్న రాయల్టీని రూ.6లకు పెంచారని,రూ.40వేలు ఉన్న డెడ్‌రెంట్‌ను రూ.52వేలకు పెంచారని విమర్శించారు.ముఖ్యంగా భారీ పరిశ్రమలకు సంబంధించిన నిబంధనలను చిన్న పరిశ్రమ,కుటీర పరిశ్రమ అయిన నాపరాతి పరిశ్రమకు వర్తింపజేయడం ఆవేదన కలిగించే అంశమని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే రాష్ట్రంలో ప్రజలు బాగుపడతారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి,తోట శివారెడ్డి, నారాయణరెడ్డి,పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసభ్య ప్రవర్తనే హత్యకు దారి తీసింది..

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రవర్తిస్తుండేవాడు.. ముఖ్యంగా పెళ్లికాని యువతుల పట్ల లైంగికంగా వ్యవహరిస్తుండడం జరిగేది..కాగా అదే వీధికి చెందిన చేపల రాజు అలియాస్ చేపల నాగిరెడ్డి అనే మరో యువకుడు ఈ విషయంపై పలుమార్లు నాగరాజును మందలించడం, అంతేకాక తన కుటుంబ సభ్యుల పట్ల ఇలా వ్యవహరిస్తుండడంతో కొన్ని సందర్భాలలో ఇద్దరి మధ్య తగవులాట కూడా జరిగింది.. దీనికి తోడు ఇరువురు ఎదురైతే ఒకరికిఒకరు మీసాలు తిప్పుకునేవారు..అయినా జల్లెడాకుల నాగరాజులో మార్పు రాలేక పోయే సరికి దీనిని మనసులో ఉంచుకుని అతనిపై కోపం పెంచుకుని జిల్లెడాకుల నాగరాజును చంపాలని ప్రణాళికను తయారు చేసుకున్నాడు..ఇందులో భాగంగానే ఒక పాత సామాన్లు విక్రయించే దుకాణంలో పాత వేటకొడవలిని కొనుగోలు చేసుకుని తనవద్ద ఉంచుకున్నాడు.. సమయం కోసం కాపు కాసాడు.. కొద్ది రోజులుగా జిల్లెడాకుల నాగరాజు దినచర్యలను గమనించాడు.. తెల్లవారు జామునే రోజు మాదిరిగానే నాగరాజు తన బైక్‌పై బహిర్భూమికి వెళ్లాడు.. దీనిని పసిగట్టిన చేపల నాగిరెడ్డి బహిర్భూమికి వెళ్లే ప్రాంతంలో మారణాయుధంతో దాగి ఉన్నాడు.. జిల్లెడాకుల నాగరాజు ఏమి తెలియని విధంగా తన మోటర్ బైక్‌పై వస్తుండగా ఒక్కసారి ముందుకు వచ్చి వేట కొడవలితో తలపై, గొంతుపై వేటు వేయడం జరిగింది.. దీంతో మోటర్‌బైక్‌పై నుండి కిందపడిన వ్యక్తిని మరోసారి విక్షణా రహితంగా పొడిచి చనిపోయాడని గ్రహించిన తరువాత చేపల నాగిరెడ్డి అక్కడి నుండి తన మోటర్‌బైక్‌లో పరారైయాడని సిఐ ఎరిసావలి వివరించారు.. అక్కడి నుండి వెళ్లిన తరువాత బెళగల్ వైపు వెళ్లి మార్గ మధ్యంలో తాను వేసుకున్న దుస్తులను విడిచి కాల్చివేసి చేతిలోని వేటకొడవలిని బెళగల్ చెరువులో పడేసినట్లు తెలిపారు..కాగా మృతుడు జిల్లెడాకుల నాగరాజు భార్య చిట్టెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోసిగి ఎస్ఐ సతీష్‌కుమార్ కేసు నమోదు చేయగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్యలు ప్రత్యేక దృష్టి సారించి కేసు ఛేదించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.. ఇందుకు తానే రంగంలోకి దిగి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి హత్య చేసిన చేపల నాగిరెడ్డి అలియాస్ చేపల రాజును వివిధ కోణాల్లో విచారించడం జరిగిందన్నారు.. ఈ మేరకు తానే హత్య చేసినట్లు తమ వీధిలోని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో పాటు లైంగికంగా వేధిస్తుండడం వల్ల తానే హత్య చేసానని చేపల నాగిరెడ్డి అంగీకరించడం జరిగిందన్నారు.. ఇంకా ఈ కేసును ముందుకు తీసుకెళ్లి విచారణ జరుపుదలచామని సిఐ ఎరిసావలి తెలిపారు.. ఈ హత్యకేసు మిస్టరీ వీడేందుకు సహకరించిన ఎస్ఐలు నరేంద్రకుమార్‌రెడ్డి, మహేష్‌కుమార్, సతీష్‌కుమార్, పోలీసు సిబ్బందిలను సిఐ ఎరిసావలి ప్రత్యేకంగా అభినందించారు..

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

– సీఐటీయూ డిమాండ్

**నంద్యాల టెక్కె, డిసెంబరు 08, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో వేలాదిమంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అహర్నిషలు పనిచేస్తూ నిత్యం సేవలు అందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నంద్యాల జిల్లా అధ్యక్షులు యేసురత్నం,జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి బాలవెంకట్, శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 10సంవత్సరాలు పనిచేసిన కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక దీక్ష కొనసాగిస్తామని వారు తెలిపారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్ల వద్ద వైద్యం చేసుకోవద్దు..!

:- డాక్టర్ డి రాధా



**హొళగుంద,డిసెంబరు 8,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల వద్ద వైద్యం చేసుకోవద్దని డాక్టర్ డి రాధా,ఎంపిహెచ్ఈఓ ఈరన్నలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో నకిలీ వైద్యం వద్దు..ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు వెళ్లొద్దు..అనే అంశంపై మెడికల్ ఆఫీసర్,సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు రోజురోజుకు ఆర్ఎంపి డాక్టర్ల వద్ద వైద్యం చేసుకుని భారీగా నష్టపోతున్నారన్నారు. అవగాహన లేక అనారోగ్యంతో వెళ్తున్న వారికి ఆర్ఎంపిడి డాక్టర్లు త్వరగా కోలుకోవాలని రకరకాల మందులు ఇచ్చి అప్పటికప్పుడు నయం చేస్తారని అయితే ఆ మందుల ద్వారా అనేక రోగాలకు దారి తీసే అవకాశం ఉందని తెలిపారు. బ్రెయిన్ ట్యూమర్,రక్త బలహీనత,ఆయాసం తదితర రోగాలు వస్తాయన్నారు. కావున గ్రామాల్లో ప్రజలు అనారోగ్యానికి గురైతే ఆర్ఎంపి డాక్టర్‌ను ఆశ్రయించకుండ ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఎంబిబిఎస్ వైద్యులను సంప్రదించి వ్యాధిని నయం సూచించారు. ముఖ్యంగా చిన్నారులు పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అత్యవసరమైతే 108అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆంజనేయ,హెల్త్ అసిస్టెంట్ నాగరాజు,ఏఎన్ఎంలు తదితరులున్నారు.

## జిఓ నం.512ను వెంటనే రద్దుచేయాలి

–న్యాయవాదులు విధుల బహిష్కరణ




**ఆళ్లగడ్డ, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ చట్టంలోని జీఓనం.512ను వెంటనే రద్దుచేయాలని ఆళ్లగడ్డ న్యాయవాదులు రమణయ్య, శ్రీనాథ్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, సుబ్బరామిరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో కోర్టు బయట న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈసందరర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే విధంగా 2002లో ల్యాండ్ టైటిల్ చట్టంను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం సరికాదన్నారు. న్యాయవాదుల ప్రమేయం లేకుండా చేయడం కోసం ఈ జీఓ నం.512ను తేవడం అన్యాయం అన్నారు. ఈచట్టాన్ని రద్దుచేయకపోతే గ్రామస్థాయిలో వెళ్లి రైతులకు నష్టం కలిగించే ఈచట్టంపై అవగాహన కల్పించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాది, వైసీపీ జిల్లా లీగల్‌సెల్ మెంబరు సరితా, న్యాయవాదులు గోపాల్‌రెడ్డి, గౌస్, సుబ్బయ్య, గోపు శ్రీనివాసులు, వెంకటయ్య, షఫ్రక్, షహినాబేగం, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో నాణ్యత పాటించాలి

**కౌతాళంరూరల్, డిసెంబర్08, ప్రభాతవార్త;** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని బంటకుంట గ్రామ పంచాయతీ పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణంలో ఉన్న సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్‌కు సంబంధించి పనులను ఎంపీడీఓ సుబ్బరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పనుల్లో నాణ్యమైన స్టీల్ మరియు సిమెంట్ వాడుకల్లో నాణ్యత లోపించకూడదని, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జుబేర్‌అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ రఫీఅహ్మద్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కులు, చట్టాలను కాపాడాలి

**ఆదోనిలీగల్, డిసెంబర్08, ప్రభాతవార్త;** వికలాంగుల హక్కులు, చట్టాలను ప్రభుత్వాలు కాపాడాలని సామాజికవేత్త మల్లెల గ్రూపు అధినేత డాక్టర్ ఆల్‌ఫ్రెడ్‌రాజు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినత్సవం సందర్భంగా ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారులగుండా జిల్లా వికలాంగుల హక్కుల పోరాటసమితి అధ్యక్షుడు బీసీ నాగరాజు, అమ్మ వికలాంగుల సంక్షేమం సంఘం అధ్యక్షుడు కె.ఈరన్న, కార్యదర్శి కమతం వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు నెలకు రూ. 6 వేలు పింఛన్ అందించాలని, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వికలాంగులకు 4శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడతామన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, వికలాంగులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**బనగానపల్లె,డిసెంబర్8,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గుత్తి రోడ్డులో ఉన్న కృషివిజ్ఞాన కేంద్రం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.బనగానపల్లె ఎస్ఐ వీరాంజనేయులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన కాశీవిశ్వనాథ్(22) యాగంటిపల్లె గ్రామంలో గౌండా పని ముగించుకుని ద్విచక్రవాహనం పై బనగానపల్లె పట్టణానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.కాశివిశ్వనాథ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు మృతుడి తండ్రి బాలనరసింహుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బలిజ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బనగానపల్లె,డిసెంబర్8,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన బలిజ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల బలిజ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు,బలిజ సంఘం గౌరవాధ్యక్షులు సూరా రామసుబ్బయ్యలు మాట్లాడుతూ బలిజ సంఘం కులదీపికడు శ్రీకృష్ణదేవరాయ విగ్రహం ఏర్పాటుకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెట్రోల్‌బంకు కూడలిలోని నాలుగు లైన్ల రోడ్డులో పోలీస్‌స్టేషన్ వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు.ఈ విగ్రహం ఏర్పాటుకు మండలంలోని బలిజ సంఘీయులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల బలిజ సంఘం అధ్యక్షులు దంతెల రమణ,పలుకూరు నీలి రమేష్,నీలి శ్రీనివాసులు,కొట్టె రవి,సాధనగిరి రామదాసురెడ్డి,రామసుబ్బారెడ్డి,యు.రాజశేఖర్,సూర్యనారాయణరెడ్డి,సాధనగిరి నాగార్జునరెడ్డి,సాధుకొట్టం శ్రీనివాసులు,బండికారి మధుసూదన్,గోవిందిన్నె శంకరయ్య,సుధాకర్,బండికారి వెంకటయ్య,పడిగెలయ్య,సుంకరి సుధాకర్,శ్రీరాముల మల్లికార్జున,సంద్ర రామసుబ్బారెడ్డి,ఎయిర్‌టెల్ మనోహర్,పాతపాడు కాకి నాగరాజు,శంతన్,యాగంటి శ్రీను,కుమార్‌స్వామి,దొర్నిపాటి వెంకటేశ్వర్లు,నీలి ప్రసాద్,యాగంటిపల్లె నరసింహుడు,సాధుకొట్టం బండి వెంకటేశ్వర్లు,పల్లె తిరుపతయ్య,శ్రీపతి నారాయణ,ఎస్.రామకృష్ణ,బలరాముడు,వై.రామసుబ్బయ్య,ఎస్.గోపాల్,నాగేశ్వరరావు,బాలకృష్ణ,రామయ్య,తిమ్మారెడ్డి,హోటల్ సుబ్బారెడ్డి,గాలి శివుడు,గాలి మధు,గాలి రమణయ్య,చిన్న ఈబుదయ్య,శ్రీపతి శ్రీనివాసులు,గాలి ప్రకాష్,ఎస్.ప్రసాద్,మొపురి శ్రీనివాసులు,సుంకరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**నేడు బలిజ సంఘం కార్తీకమాస వనభోజన మహోత్సవం :** బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శనివారం బలిజ సంఘం కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని సంఘం పెద్దలు నీలి పుల్లన్న,రిటైర్డ్ అధ్యాపకులు సుబ్బారావు,కిషోర్,మహేష్‌లు శుక్రవారం తెలియజేశారు. శనివారం ఉదయం 8 గంటలకు గోపూజ,ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకానునన్నరని తెలిపారు.కావునా మండలంలోని బలిజ సంఘీయులు కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.అలాగే మధ్యాహ్నం 12 గంటలకు విందు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## అయ్యప్ప మాలాధారణ అత్యంత శుభసూచికం - జెడ్పీ చైర్మన్

**కొలిమిగుండ్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:** హిందువుల ఆరాధ్యదైవం,దురాలవాట్లను దూరం చేసే అయ్యప్పస్వామి మాలాధారణ అత్యంత శుభదాయకమని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించిన అయ్యప్పస్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అయ్యప్పమాలాధారులకు భోజనవసతిని ఏర్పాటు చేశారు.సుమారు 40రోజులపాటు అత్యంత నియమనిష్ఠలతో స్వీకరించే అయ్యప్పమాలాధారణ ఎంతో పవిత్రమైందని జెడ్పీ చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి,పెట్నికోట వీఆర్వో ప్రసాదరెడ్డి,మబ్బు శివరామిరెడ్డి,జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివగంగ భవాని అమ్మవారికి విశేష పూజలు

**చాగలమర్రి,డిసెంబర్8,ప్రభాతవార్త:** చాగలమర్రి గ్రామంలో స్థానిక ముత్యాలపాడు బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో శ్రీ శివగంగ భవాని అమ్మవారి ఆలయంలో తొమ్మండు నాగేంద్ర కుమార్ ధర్మపత్ని సుప్రజ వారి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి లలిత పారాయణం,చీర,సారె సమర్పించి పలు రకాల పూజలను నిర్వహించారు.పూజారి కైప వెంకటనరసింహ శాస్త్రి గంగభవాని అమ్మవారు ఎంతో మహిమాన్విత అమ్మవారని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఆదిపరాశక్తి అన్నారు.ప్రతిఒక్కరు అమ్మవారిని దర్శించుకుంటే వారి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలను,సిరిసంపదలు ప్రసాదించే తల్లి శ్రీ గంగభవాని అమ్మవారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొమ్మండు నాగేంద్ర కుమార్,సుప్రజ,తొమ్మండు శ్రీలక్ష్మి,మేకల శ్రీనివాసుల యాదవ్,రామలక్ష్మి,స్వర్ణలత,యల్లంపల్లె లక్ష్మిదేవి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి స్థలం కేటాయించండి - తోడేళ్లపల్లె దళితుల మొర

**చాగలమర్రి,డిసెంబర్8,ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా స్మశానంలేక చెరువుగట్లు,పొలాల గట్లు,వాగులు,వంకల్లో మృతదేహాలను పూడ్చిపెడుతున్నామని స్మశానానికి స్థలం కేటాయించాలని కోరుతూ మండలంలోని తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన దళితులు సంజీవరాయుడు,బాలగుర్రయ్య,ప్రవీణ్, ఏసయ్య,ఓబన్న, ఓబులేసు,వెంకటపతి,చెన్నయ్యలతోపాటు మరో 40 మంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు స్మశాన స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికి సంబంధిత అధికారులు స్పందించడంలేదన్నారు.కనీసం దళితులకు స్మశాన స్థలం కల్పించాలంటూ అధికారులు,ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితంలేదన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం ద్వారానైనా స్మశానస్థలం కేటాయించాలని వారు కోరారు.అధికారులు స్పందించకుంటే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి తమ గోడును విన్నవించుకుంటామని తెలిపారు.

## ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన

**గడివేముల, డిసెంబర్08, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారంనాడు ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి సుధాకంర ఫ్లోరోసిస్ విభాగం వారు ఈ కార్యక్రమం చేపట్టారు. మనం తాగేనీరు, తీసుకునే ఆ హార పదార్థాల్లో ఫ్లోరైడ్ శాతం అధికంఆ ఉంటే ఈ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి దంత, ఎముకల సంబంధిత లక్షణాలు అధికంగా ఉంటాయని, ముఖ్యంగా ఎముకల్లోని గుజ్జుపోయి గుల్లగా మారిపోతాయన్నారు. అందుకే చిన్నఇనన దెబ్బలు తగిలిన సమయంలో ఎముకలు విరిగిపోవడం జరుగుతుందన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి నివారణకు క్యాల్షియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పకుమారి, లక్ష్మి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ యంత్రాల పనితీరుపై అధికారులకు అవగాహన కార్యక్రమం

**గడివేముల, డిసెంబర్08, ప్రభాతవార్త;** మండలంలోని బూజునూరు సచివాలయంలో పోలింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల టీడీపీ నాయకులు పంట రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాలెట్ యంత్రం, వీవీ ప్యాట్ మెషీన్ల పనితీరుపై ఉప తహసీల్దార్ గురునాథ్ ఆయనకు వివరించారు. తమ గ్రామంలో దొంగ ఓట్లు అధిక సంఖ్యలో ఉన్నాయని, ఇదివరకే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని, నిక్కచ్చిగా వ్యవహరించి సదరు ఓట్లను తప్పనిసరిగా తొలగించాలని, మరోసారి ఆయన డిప్యూటీ తహసీల్దార్‌కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటసుబ్బయ్య, ఐటీడీపీ గ్రామ ప్రతినిధి జంగిటి మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

## సాగులో ఉన్న వారికే పట్టాలు ఇవ్వాలి

**ఆస్పరి,డిసెంబరు 8,ప్రభాతవార్త :** పేదల సాగులో ఉన్న వారికే ప్రభుత్వం భూములపై సర్వే జరిపించి భూ హక్కు పత్రాలను ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య జిల్లా రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో యాటకల్లు రెవెన్యూ పరిధిలో సాగుబడిలో ఉన్న నిరుపేద రైతులకు భూ హక్కు పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ పూర్వపు కాలం నుండి యాటకల్లు రెవెన్యూ పరిదిలోని దొడగొండ,తొగలగల్లు, కల్లపర్తి,యాటకల్లు గ్రామాల్లోని నిరుపేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం పొందుతున్నారన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు మ్యానువల్‌గా వారికి పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూములలో రైతులు బోర్లు,పైపులు వేయించుకుని పంటలు పండించుకుంటున్నారని పేర్కొన్నారు. భూ రీసర్వే పేరుతో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టాలిస్తామని ప్రభుత్వం చెబుతున్నా దానిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి తక్షణమే అక్కడి వారికి భూహక్కు పత్రాలు మంజూరు చేసి ఆ భూములకు హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగలగల్లు సర్పంచ్ అంజినయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,ఉరుకుందు,వెంకటేష్,రంగన్న,హనుమంతు,మోహన్,సత్యన్న,లచ్చప్ప,ఈరన్న,రైతులు తదితరులున్నారు.

## 10వ జంగమ జనజాగృతి మహాసభ

**ఆదోనిలీగల్, డిసెంబర్08, ప్రభాతవార్త;**

ఈనెల 10వ తేదీన పట్టణంలోని శ్రీ కోట వీరభద్రస్వామి దేవాలయంలో జంగమ జనజాగృతి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, పెద్దలు ఎండీ బద్రిస్వామి, బసవరాజుస్వామిలు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంత రాష్ట్రీయ కళాకారుడు మయూరి బసవరాజు (బళ్లారి), హాజరై మిమిక్రీ చేపడతారని, అలాగే శ్రీశైలం ట్రస్టుబోర్డు సభ్యులు జంగమ విరుపాక్షస్వామి, మంత్రాలయం నుంచి జంగం సుజాతలు వస్తున్నట్లు చెప్పారు. జంగమ మహేశ్వరులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు నమోదు చేయించుకోండి

**బేతంచెర్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:** భారత ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన యువతీ,యువకులు,ట్రాన్స్‌జెండర్స్ ఓటు నమోదు చేయించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యదేవ్ అన్నారు.శుక్రవారం స్థానిక శేషారెడ్డి హైస్కూల్ నుండి పాతబస్టాండ్ వరకు ఓటరు నమోదు పై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.పాతబస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి అర్హత ఉన్నవారందరూ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలం నందు ఎస్‌వీఈఈపీ భాగంగా ఓటరు జాబితా నందు ప్రతిఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చైతన్యవంతులుగా చేయడమే ర్యాలీ ఉద్దేశ్యమని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది అశోక్ నాయుడు,గోవిందప్ప,శిరీషా తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**కొలిమిగుండ్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:** ఓటరు జాబితా రూపొందించంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమిషన్ అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పవని కొలిమిగుండ్ల తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్ హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఎల్‌వోలు,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బందితో ఓటరు నమోదు కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు తొలగింపు,దరఖాస్తుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి వివాదాలకు తావులేకుండా సంబంధిత ఓటరు ఆమోదం మేరకే చర్యలు తీసుకోవాలని సూచించారు.తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడంలో అధికారులు జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరెడ్డి,సూపర్‌వైజర్లు భాస్కర్‌రెడ్డి,నాగరాజు,వీఆర్వో ప్రసాదరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,ఆయా గ్రామాలకు చెందిన బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఏకీకృత డిజిటల్ సమాచారం పై అవగాహన సదస్సు

**పత్తికొండ,డిసెంబర్8,ప్రభాతవార్త:** పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల డేటాను సేకరించి పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల డేటంతా ప్రణాళిక మరియు నిర్ణయాలు తీసుకోవడానికి ఆధారంగా ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ యుడీఐఎస్‌ఈ అనే విద్యార్థుల డేటాను సమర్ధవంతమైన ప్రణాళికలో నిర్ణయం చేయాలని మండల విద్యాధికారులు మస్తాన్‌వలి,రమేష్‌లు ఉపాధ్యాయులకు ఏకీకృత డిజిటల్ సమాచారం పై అవగాహన నిర్వహించారు.పాఠశాలలో అక్షరాస్యత శాతం పెంచేందుకు అతిపెద్ద నిర్వాహక సమాచార వ్యవస్థలో విద్యార్థుల డేటాను ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యాశాఖ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు,వెంకమ్మ,మహాలక్ష్మి,నీలకంఠ,ఈశ్వర్,విజయ్‌కుమార్, ఈశ్వర్‌నాయక్, మధుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార సంఘానికి చెందిన 30 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీలో చేరిక

**నంద్యాల క్రైం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాల మండలం బిళ్లలాపురం గ్రామానికి చెందిన హరిజన మత్స్యకార సంఘానికి చెందిన 30 కుటుంబాలు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సిద్దం శివరాం, సుబ్బయ్య అధ్వర్యంలో టిడిపి వీడిని వైసీపీ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి వైయస్ఆర్ కండువాలను కప్పి స్వాధారంగా ఆహ్వానం పలికారు. వైయస్ఆర్ కుటుంబంలో చేరడం అభినందనీయం అన్నారు. నేటి నుండి మీరంతా మా కుటుంబమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టిడిపి వీరవిధేయులైన వీరు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనకు అకర్శితులై పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి మీ సమస్య తమ సమస్యగా గుర్తించి పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి దిబ్బన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బండి చిన్న ఓబులేసు, లక్ష్మీనారాయణ, ఓబయ్య, రాజశేఖర్, పుష్పరాజ్, స్వామిదాసు, కృష్ణ పాల్గొన్నారు.

## 40సార్లు రక్తదానం చేసిన యువదాత

**ఆదోని రూరల్,డిసెంబరు 8,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ హొళగుంద మండలం మూగమానుగుంది గ్రామానికి చెందిన యువకుడు కుమారస్వామి 40సార్లు రక్తదానం చేశాడు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ప్రతిఒక్క యువకుడు సాధ్యమైనంత వరకు రక్తదానం చేసి సహాయం చేసి వారికి అండగా నిలవాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి..ఉద్యోగ భద్రత కల్పించాలి..!

**ఆలూరు,డిసెంబరు 8,ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి..ఉద్యోగ భద్రత కల్పించాలని.. ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేష్,యంకప్ప,ఈరన్న,ఉరుకుందులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు గత 17ఏళ్ల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాన్ని నమ్ముకుని విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పథకం ముందంజలో ఉండేందుకు కూలీలకు పనులు కల్పించుటలో,పనిదినాలు ఎక్కువగా కల్పించుటలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానం ఉంచుటకు ప్రగతి సాధించుటకు క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చేస్తున్న కృషిని గుర్తించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని,ఎన్ఎంఎంఎస్ యాప్ నందు వస్తున్న సాంకేతిక సమస్యల వలన చేసిన పనులకు కూలీల హాజరు పని ప్రదేశం నందు ఫోటోలు అప్‌లోడ్ కాక కూలీల హాజరు శాతం తగ్గిపోతుందన్నారు. అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు మ్యాన్‌డేస్ రీచ్ కాక డీగ్రేడ్ అవుతున్నామని వాపోయారు. అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్లకు మ్యాన్‌డేస్ టార్గెట్ విధానం రద్దు చేయాలని,న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికి ఎఫ్‌టిఈ అమలు చేయాలన్నారు. అర్హత అనుభవం కలిగిన వారికి పదోన్నతి సౌకర్యం కల్పించాలన్నారు. మున్సిపాల్టీ పరిధిలోకి విలీనం అయిన గ్రామ పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల 17ఏళ్ల సర్వీసు గుర్తించి మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దయ్య, రామకృష్ణ,మోదీన్‌సాబ్,చామంతి, బలరాముడు,రాజు,వెంకటేష్,లక్ష్మన్న,వెంకటేషప్ప తదితరులున్నారు.

## పుట్టుకతో సంక్రమించేదే ఓటు హక్కు సద్వినియోగము చేసుకోండి

**కోవెలకుంట్ల డిశంబరు 8,ప్రభాతవార్త :** మనిషికి పుట్టుకతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్రమించేదే ఓటు హక్కుని తహశీలుదారు పుష్పకుమారి చెప్పారు.శుక్రవారము తహశీలుదారు అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వం బొమ్మిడా డిగ్రీ కాలేజి విద్యార్థినీ, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ బొమ్మిడాల కాలేజి నుండి ఆర్టిసి బస్టాండు మీదుగా స్థానిక గ్రామ పంచాయితీ వద్దకు చేరుకుంది. అక్కడ విద్యార్థులు అదికారులు మానవాబమారముగా ఏర్పడి నినాదాలు చెశారు 18సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరు ఓటుహక్కును పొందాలని చెప్పారు. ఓటు మీ జన్మహక్కుగా బావించి దానికి సద్వినియోగము చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

## వరదరాజుల ప్రాజెక్టు నుంచి మినుము రైతులకు సాగునీరు అందించండి

**ఆత్మకూరు డిసెంబర్8,ప్రభాతవార్త:** వరద రాజుల స్వామి ప్రాజెక్టు నుంచి రైతన్నలు సాగు చేసుకుంటున్న మినుము పంటకు రబి సిజన్‌లో సాగునీరు అందించే విదంగా ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకోవాలని కొత్తపల్లి మండలం లింగాపురం, బావాపురం రైతులు విశ్వనాదరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కొత్తపల్లి మండలానికి చెందిన రైతులు మోహన్‌రెడ్డి, అమర్‌నాద్‌రెడ్డి, జయరామ్‌రెడ్డిలు శుక్రవారం విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతన్నలు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో వరదరాజులస్వామి ప్రాజెక్టు నుంచి చివరి ఆయాకట్టు వరకు మరో పది రోజులు సాగునీరు అందించే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. పంటలు ఎండుతూ సరైన సమయంలో సాగునీరు అందక చేతికి వచ్చిన పంట కళ్ళముందరనే ఎండి పోతుందని తెలిపారు. వరదరాజుల స్వామి ప్రాజెక్టు నుంచిరైతన్నలకు మరో అడుగు సాగునీరు కాల్వల వెంబడి అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గ్రామంలో ప్రతి రోజు కొందరు రైతులు మాత్రమే తమ పంట పొలాలకు సాగునీరు పెట్టుకుంటున్నారనే తప్పా మిగత రైతులకు అవకాశం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. మరో పది రోజులు వరదరాజులస్వామి ప్రాజెక్టు నుంచి మినుము రైతులకు సాగునీరు అందించే విదంగా ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్, మండల అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## ప్రశాంతంగా సాగిన సర్వసభ్య సమావేశం

**సిబెళగల్,డిసెంబర్8,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎంపిపి బొంతల మునెప్ప మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించినటువంటి సమాచారం సమావేశంలో తెలియపరచాలని ఆయన కోరారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు వారు చేపట్టిన అభివృద్ధి పనులను సమావేశంలో వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అసైన్డ్ భూముల పథకాన్ని 20ఏళ్లకు పైబడి అనుభవంలో ఉన్నటువంటి వారికి అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్,పాస్‌బుక్‌లు,కొనుగోలు మరియు అమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తహసీల్దార్ శేషఫణి సమావేశంలో వివరించారు.ఈ భూములకు సంబంధించిన రైతులు వారి యొక్క సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా వీలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు,వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్ కుమార్,ఏవో మల్లేష్,విద్యుత్ ఏఈ సుకుమార్,కోఆప్షన్ మెంబర్ అరుణ్,సచివాలయ కన్వీనర్ తులసిరెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి పెద్ద పీట



**నంద్యాల క్రైం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నంద్యాలలో అత్యధిక శాతం ముస్లీం మైనార్టీలు ఉన్న ప్రాంతమని ముస్లీంల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, కలెక్టరు మనజీర్ జిలాని సమూన్, జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.12 కోట్ల వ్యయంతో 6 నూతన ఉర్దు జూనియర్ కళాశాల, వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సందవన్ బిల్డింగ్,ఫ్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ బాయ్స్ నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అభివృద్ధిలో భాగంగా నంద్యాల్లో మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టామన్నారు. వందమందికి ఉపయోగపడే భవనాల పూజకార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వైయస్ఆర్‌నగర్ ప్రాంతంలో 4.5 ఎకరాల స్థలంలో భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. గతంలో మైనార్టీ బాలికల ఉర్దుమీడియం జూనియర్ కళాశాలలో చదివేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈవిషయం తన దృష్టికి తీసుకురావడంతో సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో ఉర్దు జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు జీతాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలు అధిక సంఖ్యలో నివసిస్తున్న ప్రాంతమని తెలిపారు. సంక్షేమ భవనాలు ఏర్పాటుచేసేందుకు నిధులను కేటాయించడం కోసం ముఖ్యమంత్రిని కోరామన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి భవనాల నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముల్లాన్‌పేటలో ఉర్దుమీడియం పాఠశాలల్లో 3 ఫ్లోర్లలో 8 గదులు నిర్మించినట్లు తెలిపారు. నాడు నేడు కింద అనేక పాఠశాలలకు మహార్థశ వచ్చిందన్నారు. మైనార్టీ విద్యార్థులు మాతృబాషలో చదివేందుకు అన్నివసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల ఈవిద్యాసంవత్సరం దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలు శిధిలావస్థకు చేరుకోగా నూతన భవనాలు నిర్మించడానికి తమవంతు కృషిచేశామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉర్దు అకాడమి చైర్మన్, నంద్యాల జిల్లా మైనార్టీ వేల్ఫేర్ ఆఫీసర్ సిద్దిహాపర్విన్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఎంఎస్ఎంఈ డైరెక్టరు ఖాజీ అబ్దుల్ కలాం, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, కౌన్సిలర్లు సావిత్రమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## తప్పుడు సమాచారమిస్తే కేసులు నమోదు చేస్తాం



**ప్యాపిలి డిసెంబరు8(ప్రభాతవార్త):** ఓట్ల తొలగింపులో తప్పుడు సమాచారం అందించిన వారిపై కేసులు నమోదు చేస్తామని డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి హెచ్చరించారు. ప్యాపిలి తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓట్ల నమోదుకు ఈ నెల 9 వరకు గడువు ఉందని తెలిపారు. మృతి చెందిన వారు, గ్రామాలను వదిలి వెళ్ళిన వారు, రెండు ప్రాంతాలలో నమోదైన ఓట్ల తొలగింపుకు 7 ఫారంను ఇవ్వాలని, ఒక వ్యక్తి ఐదు ఓట్ల తొలగింపు ధరఖాస్తులు మాత్రమే ఇవ్వవచ్చని, ధరఖాస్తులపై అధికారులు విచారిస్తారని, తప్పుడు సమాచారం ఇచ్చినట్లు దృవీకరణ అయితే కేసులను నమోదు చేస్తామన్నారు. ఓట్ల నమోదు చేసి పరిశీలించకుండ మరోసారి ధరఖాస్తులు చేసు_న్నారని, ఒక్కసారి ఓటు నమోదు కోసం ధరఖాస్తులు చేసిన పరిశీలన చేసుకోకుండ తిరిగి నమోదుకు ధరఖాస్తులు చేస్తున్నారని అటువంటి వారిపై కూడ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓట్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండ తయారు చేయాలని ఆదేశించారు. పేర్ల మార్పుల, అడ్రసు మార్పులు, కొత్త ఓటరు నమోదు కోసం 6ఫారంను ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తులను పరిశీలించి విచారించి ఓట్లను నమోదు చేస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విలువైన ఓటుహక్కును 18 సంవత్సరాలు నిండిన యువత నమోదు చేసుకోవాలని కోరారు. తాహసిల్దార్ చంద్రశేఖరవర్మ పాల్గొన్నారు.

## లక్ష్మాపురం గ్రామసచివాలయం సందర్శించిన జాయింట్ కలెక్టర్



**పగిడ్యాల, డిశంబరు 8,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఓ దాసు సందర్శించారు. అనంతరం గ్రామంలోని వివాదస్పదంగా ఉన్న స్థలాలను తనిఖీ చేశారు. అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ భారతి, గ్రామసర్పంచ్ సిరిగిరి సుజాత, విఆర్ఓ,గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## త్వరలో సీఎం జిల్లా పర్యటన

### విద్యా దీవెన నగదు జమ చేయు కార్యక్రమం

### హెలిప్యాడ్, సభా ప్రాంగణం స్థలాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, డిసెంబరు 08, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారని, ఆ రోజు జగనన్న విద్యా దీవెన కార్యక్రమం కింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నగదు జమచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్, సభా వేదిక ప్రాంగణాలను ఏర్పాటు చేయుటకు కేంద్రీయ విద్యాలయ పరిసర ప్రదేశం, ఒమేగా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రదేశం ను, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక, పోలీస్ బందొబస్తు, ప్రోటోకాల్ పరంగా తీసుకోవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు మహిళలకు గాయాలు....



**గడివేముల, డిసెంబర్08, ప్రభాతవార్త;** వరి పంట కోత కోసం పొలానికి వెళ్లిన ఇద్దరు మహిళలకు విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండడంతో కరెంట్ షాక్‌కు గురై ముఖంపై గాయాలు అయ్యాయి. గడివేముల గ్రామానికి చెందిన దేవమ్మ బొల్లవరం రస్తాలో ఉన్న వరి చేనుకు కోత కోసం వెళ్లి విద్యుత్ ప్రమాదానికి గురయ్యింది. విద్యుత్ తీగలు పూర్తిగా కిందికి వేలాడుతుండడంతో ఈ సంఘటన జరిగినట్లు స్థానిక కూలీలు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు విద్యుత్ తీగలను సరి చేయాలని గడివేముల గ్రామస్తులు కోరుతున్నారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా....

**గడివేముల, డిసెంబర్08, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామం నుంచి నంద్యాల వైపు వ్యవసాయ కూలీ పనుల నిమిత్తం వెళ్తున్న ఆటో శుక్రవారం అదుపుతప్పి బోల్తా పడడంతో బిలకలగూడూరుకు చెందిన ఎలీషకు తీవ్ర గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన కాటేపోగు రాజుకు గాయాలు అయ్యాయి. స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఊరురా... వైసీపీ జెండాల ఆవిష్కరణ

### - వైసీపీకి జోష్ నింపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కోడుమూరు,డిసెంబర్ 8,ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కోడుమూరు,సి.బెళగల్,గూడూరు మండలాల్లో వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ఊరురా.. వైసీపీ జెండాలను ఆవిష్కరిస్తున్నడంతో పార్టీకి జోష్ నింపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిసు_న్న ఈ రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు కోడుమూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలల్లో ఎమ్మెల్యే సుధాకర్ నిర్వహిస్తూ జన హృదయాల్లో జగనన్న పాలనను కదిలిస్తున్నారు. శుక్రవారం కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామంలో సచివాలయం 2 దగ్గర జగనన్నే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పాలన సాగించిన నాటి నుంచి నేటి వరకు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రైతు భరోసా ప్రయోజనాలు, అమ్మవొడి,చేయూత,ఆశ్ర వంటి పథకాలను అందించిన వాటి వివరాల గురించి ముద్రించిన కరపత్రాలను గ్రామ ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రరాష్ట్రంలోనే ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న ఘనత జగనన్నేకే దక్కిందన్నారు. జగనన్న పథకాలను నేడు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారన్నారు. వైసీపీ పార్టీపై ప్రజలు చూపిసు_న్న ఆదరాభిమానాలతోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జు లాయర్ ప్రభాకర్,మండల జెసిఎస్ కన్వీనర్ మధుమోహన్‌రెడ్డి,అయ్యప్ప,రమణారెడ్డి,పాపిరెడ్డి,సర్వేశ్వరరెడ్డి, దానియేలు,బలరాం,మధు,మలేష్,మధుసూదనరెడ్డి,స్థా

## ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు తీసుకోవాలి - కలెక్టర్ డా.జి.సృజన

### డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశం



**కర్నూలు, డిసెంబరు 08, ప్రభాతవార్త :** పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగాక కాదు.. జరగకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ మాట్లాడారు .. సమావేశంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులుగా ఉన్న జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత పరంగా చేయాల్సిన తనిఖీలను తేలిగ్గా తీసుకోకూడదన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఎంతోమంది ప్రాణాలు పోయేందుకు కారణం కాకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో పెద్ద పరిశ్రమలు ఎక్కువ లేవు.. ఉన్న కొన్ని పరిశ్రమల ద్వారా ప్రాణ నష్టం, ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.. ప్రమాదాలు జరగకుండా ముందుగా నిరోధించడానికే డిస్టిక్ క్రైసిస్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, జరిగాక మేనేజ్ చేయడానికి కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశ్రమల్లో తీసుకోవాల్సిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. తనిఖీలు చేసి చెక్ లిస్టు ప్రకారం అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. తనిఖీ వివరాలు నమోదు చేసే అధికారాన్ని ఇతరులకు బదలాయించకూడదని కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. రాష్ట్రస్థాయి క్రైసిస్ గ్రూప్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి మాసంలో లక్ష్మీపురంలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే రీతిలో ఈ నెల 21వ తేదీన గొందిపర్ల వద్ద నున్న ఆల్కలీస్ పరిశ్రమలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ హరిప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముని ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్టీఓ రమేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామగిడ్డయ్య, పరిశ్రమల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిషత్తు బాగుండాలంటే తెలుగు దేశం,జనసేనను అదిరించండి



**నంద్యాల, డిశంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకపు పాలనను అంతము చేయడానికి మీరందరు తెలుగుదేశం. జనసేను అదిస్తే మీ మన బ్రతుకులతో పాటు మన పిల్లల భవిషత్తుబాగుటుందని జనసేన నాయకులు ఇరిగెల ప్రతాపరెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర అద్యక్షులు పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు అళ్లగడ్డ నియోజక వర్గంలోని శిరువెల్లలో 2,3 వార్డుల్లో భవిషత్తు షూ్యరిటి బాబు, పవన్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని జనసేన స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈసందర్భముగా జనసేన నాయకులతో పాటు ప్రతాపరెడ్డి ఇంటింటికి తిరుగుతూ భవిసత్తు బాగుపడాలంటే మనందరము పవన్, బాబుకు మద్దత్తు తెలుపాలని ముందుకు సాగుతునా ఎనరు. ఇరిగెల మాట్లాడుతూ చంద్రాబాబు, పవన్‌లతోనే రాష్ట్రం అబివృద్ధి చెందుతుందని ప్రజా సంక్షేమం వారిద్దరితో సాధ్యమని చెప్పారు. టిడిపి జనసేన అదికారములోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. తెలుగు దేశం జనసేన అదికారము చేపట్టిన తర్వాత మేనిసెస్టోలోని అన్ని పథకాలను అమలు చేసి ప్రజల కష్టాలను తీరుస్తామన్నారు. నాలుగేళ్ల పాలనలో అబివృద్ధిని పూర్తిగా విస్మరించిన జగన్ ప్రభుత్వం కేవలము ప్రతిపక్ష నేతలపై కక్ష సాదింపులతోనే కాలక్షేపం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా సైకో ప్రభుత్వం కళ్లు తెరచి ప్రజా సమస్యలను చూసి వాటిని వెంటనే పరిష్కరించి తుపాన కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను అదుకోవాలన్నారు. వైసిపి అగడాలను త్వరలో పుల్‌స్టాప్ పడుతుందన్నారు. అదికార పార్టి కక్ష సాదింపు చర్యలకు భయపడేది లేదన్నారు. ఈకార్యక్రమములో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయ్ చాంద్‌బాష, అలమూరు గౌస , నాగరాజుశెట్టి పెద్దబాలయ్య, ఇబ్రహాం ఖాన్ మాలిబాసా, సెసరాయ్ ఇబ్రహాం తేజా నాద్, తరున్,అచారి బాలు జనసైనికులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట

### - రూ.12కోట్లతో 6భవనాల నిర్మాణానికి భూమి పూజ



**నంద్యాల, డిసెంబరు 08, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో అత్యధిక శాతం ఉన్న ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలానీ సమున్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రూ.12కోట్ల వ్యయంతో 6భవనాల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్మెన్ మాబున్నీసా, ఉర్దూ అకాడమి మాజీ డైరెక్టర్ డా.నౌమాన్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి పర్వీన్, కౌన్సిలరు సావిత్రమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి సమీపంలో వైఎస్ఆర్ నగర్ వద్ద 4.5ఎకరాల భూమిలో ఈభవనాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. మైనార్టీ విద్యార్థులు మాతృభాషలో చదువుకు నేందుకు అన్ని వసతులతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉర్దూ జూనియర్ కళాశాల, వసతి గృహం, 100 మందికి ఉపయోగపడే వర్కింగ్ ఉమెన్స్ హస్టల్, సద్భావన్ ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ బాలురు, బాలికల వసతి గృహాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## జిల్లా అధ్యక్షుడిని కలిసిన నాయకులు



**కౌతాళంరూరల్, డిసెంబర్08, ప్రభాతవార్త;** బీజేపీ నూతన మడలాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శుభ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సూచించారు. ఈ కార్యక్రమంలో జి.కె.బ్రదర్స్ చిరుతపల్లి చిన్న ఈరన్న, మంత్రాలయం నియోజకవర్గ కో-కన్వీనర్, కౌతాళం మండలాధ్యక్షుడు పెద్ద ఈరన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని మున్సిపల్ అధికారులు

**నంద్యాల, డిసెంబరు 08, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికి స్థానికంగా గెలుపొందిన కౌన్సిలర్లకు పిలుపు అందడం లేదని కౌన్సిలర్లు వాపోతున్నారు. సాక్షాత్తు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి 12వ వార్డులో పర్యటించినప్పటికి స్థానిక కౌన్సిలరుల ఖండే శ్యాంసుందర్‌లాల్‌కు పిలుపు లేకపోవడం విశేషం. నిన్న 12వ వార్డు కాగా నేడు 21వ వార్డులోను అదే సంఘటన పునరావృతం కావడం గమనార్హం. కౌన్సిల్ ఏర్పాటు అయినప్పటి నుండి 21వ వార్డులో భూమా నగర్‌లో 150మీటర్ల పైపులైను మినహాయించి ఏమి అభివృద్ధి లేదంటున్న స్థానిక ప్రజలు. వార్డు అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వరు కాని వార్డులో పర్యటనలు మాత్రం చేస్తారని స్థానిక కౌన్సిలర్లు వాపోతున్నారు. 2004 నుండి పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఎంపి, ఎమ్మెల్యేలకు ఓట్లు వేయలేదా అని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహించే వార్డుల్లో స్వామిభక్తిని అధికారులు చాటుకుంటున్నారన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్ష, స్వతంత్ర కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహించే వార్డుల పట్ల అధికారులు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రానున్న కౌన్సిల్ సమావేశంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు గళం విప్పనున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు కౌన్సిలర్లు తెలిపారు.

## 2024-గేట్ పరీక్ష షెడ్యూల్ విడుదల




**నంద్యాల విద్య, డిసెంబరు 08, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నిర్వహించే వివిధ రకాల కోర్సులు చేసేందుకు 2024-గేట్ పరీక్ష షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐటీలతో సహా పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర వ్వహించే ఇంజినీరింగ్ గేట్ షెడ్యూల్ ప్రకటించారు. 2024 ఫిబ్రవరి 3,4 వతేది మరియు 10, 11తేదిలల్లో నిర వ్వహించనున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 200 నగరాల్లో రోజుకు రెండు షిప్టుల్లో ఈ పరీక్ష జరుగుతుంది. మొదటి షిఫ్ట్ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 2.30నుండి 5.30గంటల వరకు ఉంటుంది. ఈ అవకాశాన్ని అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్08,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడా యి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహా గణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం,గందోదకం, పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది

### - డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి



**బేతంచెర్ల,డిసెంబర్8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ పాలన వచ్చిన నాటి నుండి మహిళలకు రక్షణ కరువైందని టీడీపీ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆయన సతీమణి మల్లీశ్వరమ్మ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 13వ వార్డు నందు కౌన్సిలర్ కుమారి,పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,నంద్యాల మధు,గూటం శివల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమానికి వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజావేదిక అనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలోని పథకాలను గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా తాగునీరు,డ్రైనేజీ సమస్య,వాటిలో తిష్టవేసి ఉన్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదని కాలనీవాసులు వారి దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్‌సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు,జిల్లా ఎస్సీ సెల్ ప్రతినిధి రూబెన్,రాష్ట్ర ఎస్టీసెల్ నాయకులు రవీంద్రనాయక్,కౌన్సిలర్ రామగోపాల్,అడ్వకేట్ అరుణ్,నారాయణస్వామి,జగదీష్,విజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 50 రోజుల క్రీడా సంభరాలను సద్వినియోగం చేసుకోండి



**నందికొట్కూరు,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహించేందుకు కల్పించి ఆడుదాం ఆంధ్రా 50రోజుల క్రీడా సంభరాలను సద్వినియోగం చేసుకోవాలని చేసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు.శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యతను చాటుకునేందుకు చక్కటి అవకాశాన్ని కల్పించారని ఇందులో 15ఏళ్ళు దాటిన ప్రతి క్రీడాకురుడు పాల్గొనవచ్చునని, సంభంధిత సచివాలయాలలో డిసెంబర్ 13లోగా రిజిష్టర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుదన్నారు. రాష్ట్రస్థాయిలో ఐదు క్రీడల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఇస్తున్న ప్రాధాన్యతను క్రీడారంగానికి కూడా ఇస్తున్నారని ఆయన తెలిపారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఏపి ఉపముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్08, ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను శుక్రవారంనాడు ఏపి ఉపము ఖ్యమంత్రి,దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతిసమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఈఓ పెద్దిరాజు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి ఉపముఖ్యమంత్రికి మంత్రి దంపతులకు శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఓ భహుకరించారు.

## బిజెపి నాయకులు టిడిపిలో చేరిక



**నందికొట్కూరు,డిసెంబర్ 8,ప్రభాతవార్త:** పాములపాడు మండలం ఎం.లింగాపురం గ్రామానికి బిజెపి నాయకులు రాధాకృష్ణ, పురుషోత్తం, ధనుంజయతో పాటు పలువురు టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, శేఖర్ ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం అల్లూరులో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రాష్ట్రాభివృద్ధి ఒక్క నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, టిడిపి అధికారం చేపట్టేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని అలాంటి వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయసూర్య, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.